యాదగిరీశుడికి సుప్రభాత సేవ

స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 10 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సుప్రభాత సేవోత్సవం అత్యంత వైభవంగా సాగింది. మంగళవారం తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు 'కౌసల్య సుప్రజా రామపూర్వ సంధ్యాప్రవర్తతే' అంటూ స్థాన సుప్రభాతాన్ని ఆలకించి స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామి, అమ్మవార్లకు సహస్రనామార్చన చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారి సుదర్శన నారసింహహోమం, నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా సాగింది. ప్రధానాలయం, క్యూ కాంప్లెక్స్, శివాలయం చెంతనగల క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 9వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ21,76,201 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఖైదీలు న్యాయ హక్కులు తెలుసుకోవాలి

- జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

న్యాయ సహాయ సేవలపై టోల్ ఫ్రీ నంబర్ బోర్డును ఆవిష్కరిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

భువనగిరి అర్బన్, డిసెంబర్ 10 : ఖైదీలకు హక్కులు, ఉచిత న్యాయ సహాయం, బెయిల్ పొందే హక్కులు ఉన్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం భువనగిరి సబ్ జైలులో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, నైతికంగా నిలదొక్కుకునేలా మానవ హక్కులను సార్థకత చేసుకోవాలన్నారు. ఖైదీలు సమాజానికి ఉపయోగపడే విధంగా మారాలని సూచించారు. అనంతరం ఉచిత న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 15100 గల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ గణన పకడ్బందీగా చేపట్టాలి

- కలెక్టర్ హనుమంతరావు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 10 : వ్యవసాయ గణన పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు వ్యవసాయ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 11వ వ్యవసాయ గణన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులకు మంగళవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని అండగా ఉండాలన్నారు. 11వ వ్యవసాయ గణనను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని 92 క్లస్టర్ గ్రామాలకు సంబంధిత అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ రైతుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. లాభసాటిగా ఉండే పంటల గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎస్ఓ రాజమ్మ, డీఏఓ గోపాల్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నీలిమ, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి


ధరణి రిజిస్ట్రేషన్ల వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

గుండాల/ మోత్కూరు, డిసెంబర్ 10 : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. గుండాల, మోత్కూరు తాసీల్దార్ కార్యాలయాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ ఫైళ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో ఆటో మేటిక్‌గా కనిపిస్తాయన్నారు. దాని ప్రకారం అర్హులైన లబ్ధిదారుల వివరాలు, ప్రస్తుతం వారు ఉంటున్న నివాసం, సిద్ధంగా ఉన్న ఖాళీ స్థలాన్ని యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే అనంతరం గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల వివరాలను యాప్‌లో గడువులోగా నమోదు చేయాలన్నారు. అంతకుముందు రెవెన్యూ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. మోత్కూరు తాసీల్దార్ రాంప్రసాద్, గుండాల తాసీల్దార్ జలకుమారి, నాయబ్ తాసీల్దార్ నీలిమా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ అనసూర్య, ఎంపీఓ ధనుంజయ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసిక వికాసం : జడ్పీ సీఈఓ శోభారాణి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జడ్పీ సీఈఓ శోభారాణి

బొమ్మలరామారం, డిసెంబర్ 10 : క్రీడలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడుతాయని జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల ఓర్పు, త్యాగం, పట్టుదల, సహనం, ఒత్తిడిని తట్టుకోవడం వంటి మంచి లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు, ప్రిన్సిపాల్ సునీత, పీడీలు నర్సింహ, వీరేశం, ఉపేంద్ర, శివ పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఆర్డీఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, డిసెంబర్ 10 : మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కులకు భంగం కలుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. తమ హక్కులకు భంగం కలిగినప్పుడు ధైర్యంగా ప్రభుత్వ అధికారులకు గానీ, హ్యూమన్ రైట్స్, పోలీస్ శాఖ అధికారులకు గానీ సమాచారం అందించాలని తెలిపారు. ప్రశ్నించడం వల్ల మన హక్కులను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇంతియాజ్, డీడబ్ల్యూఓ నర్సింహారావు, సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, బాలల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ రూరల్ : దండు మల్కాపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు ఆత్మగౌరవానికి అవమానమే

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత
- జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకం

యాదగిరిగుట్ట : మల్లాపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు

తుర్కపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరు రూరల్, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి ఆకృతి మార్పు ఆత్మగౌరవానికి అవమానమేనని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహంలో చేసిన మార్పులకు నిరసనగా మండలంలోని గుండ్లగూడెంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విగ్రహంలో మార్పులు కాదు.. ప్రగతి చేపట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాసగల్ల అనసూయ, మాజీ సర్పంచులు ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కోటగిరి పాండరి, నాయకులు రచ్చ రాంనర్సయ్య, జంగ స్వామి, మామిడాల అంజయ్య, అన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, కుమ్మరిండ్ల అంజయ్య, బెదరబోయిన శంకర్, గుర్రాల బాలరాజు, నరేందర్, గణేశ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : తెలంగాణ తల్లి విగ్రహం మార్పును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసనలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యమ కాలంనాటి తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. యాదగిరిగుట్టలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తల్లి వద్దురా.. తెలంగాణ తల్లి ముద్దురా అని అన్నారు. తలరాతలు మారుస్తానని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని మార్చారని మండిపడ్డారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి రాష్ట్ర అస్థిత్వంపైనే దాడికి దిగారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ బాబా, నాయకులు పేరబోయిన సత్యనారాయణ, బాలరాజుగౌడ్, అంకం నర్సింహ, గడ్డం చంద్రం, దావూద్, ఎండీ యాకుబ్, దండబోయిన వీరేశం, కోన్యాల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మల్లాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నెలకొల్పిన విగ్రహాన్ని బీఆర్ఎస్ నాయకులు పాలతో శుద్ధి చేసి పూలదండ వేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌడ శ్రీశైలం, నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, ప్రసాద్, నర్సింహులు, చంద్రశేఖర్, శేఖర్, శ్రీధరాచారి, సురేశ్, మల్లేశ్, కనకరాజు, ఇమామ్, శివప్రసాద్, శ్రీకాంత్, నితిన్, బాలయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, గుర్రం నరసింహులు, రెడ్డబోయిన రాజు, మేక వెంకటేశ్వర్‌రెడ్డి కూతురు లింగం, చింతల దాసు, బిళ్లకుదురు రాజు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్ష పూరిత రాజకీయాల్లో భాగంగానే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చారన్నారు. నాయకులు రాఘవులు, కాసం నగేశ్, నాగెల్లి రమేశ్, బాల మల్లు, రంజిత్‌రెడ్డి, దయాకర్, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి, అనిల్, నవాజ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి అవమానపర్చినందుకు నిరసనగా అసలైన తెలంగాణ తల్లి రూపంతో ఉన్న చిత్రపటానికి మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోరె భిక్షపతి, మండల సెక్రెటరీ జనరల్స్ యాస రంగారెడ్డి, పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు వెంకన్న, అరుణ, బీరప్ప, ఉపేందర్‌రెడ్డి, లింగయ్య, అబ్బాసాయిలు, స్వామి పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ మండల నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవివేకంతో తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చి ప్రజలు, ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, నాయకులు భాస్కర్‌నాయక్, నర్సింహ, జహంగీర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు సందగళ్ల కేశవులు, గణేశ్, పెద్దులు, రాములు, కొండల్, సాయికుమార్, షేక్ సలీమ్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేశ్, నాయకులు రమేశ్‌గౌడ్, సందీప్, కిరణ్, యాకూబ్, హైమద్, గోవర్ధన్, బాలరాజు, అరుణ్‌కుమార్, షరీఫ్, రాజు, హరికృష్ణ, మల్లేశ్, వెంకటేశ్, విఠల్, పురుషోత్తం, రాములు, నర్సింహ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని దండు మల్కాపురం, జైకేసారం గ్రామాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఆల్మాస్‌పేట కిష్టయ్య. మస్తాన్‌యాదవ్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం, జినుకల కిరణ్, తిరుమలేశ్, సత్తయ్య, బీరయ్య, రాజు, జంగయ్య, యాదవరెడ్డి, భిక్షపతి, ఇంద్రసేనారెడ్డి, సత్తయ్య, చందు, వెంటేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మోత్కూరు మండలాధ్యక్షుడు పోన్నబోయిన రమేశ్, పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, నాయకులు వీరస్వామి, రవి, కిరణ్, పరమేశ్, సైదులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, నాయకులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, కడెం శేఖర్, పంజాల రమేశ్, చీర ఐలయ్య, కడెం శ్రీకాంత్, ఎండీ మున్నా పాల్గొన్నారు.

భువనగిరిలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలమంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

కాంగ్రెస్ తల్లిని పెట్టడం దుర్మార్గం : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్ : సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టడం దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లిని మార్చడం సరైందికాదన్నారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. సబ్బండ వర్గాల ప్రజలు బతుకమ్మ ఆడి తెలంగాణ సాధించుకున్నారని, అలాంటి బతుకమ్మను కూడా తల్లి చేతులో లేకుండా తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ నియంత పోకడలు నశించాలన్నారు. విగ్రహం మార్చడం కాదు.. ఇచ్చిన హామీలు అమలు చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచులు ముటుకుల్లోజు దయాకరాచారి, సుర్వి మల్లేశ్ గౌడ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశం గౌడ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, బాలరాజు, కిష్టయ్య, సత్యనారాయణ గౌడ్, స్వామిగౌడ్, ముత్యాలు, కృష్ణాయాదవ్, ఎండీ అస్లాం పాల్గొన్నారు.

రాజాపేటలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బీబీనగర్ : కొండమడుగులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

బొమ్మలరామారం : మర్యాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు మన్నె శ్రీధర్ తదితరులు

గుండాల మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

అడ్డగూడూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

ఏడాది పాలనలో తట్టెడు మట్టి తీశారా?

- తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

రాజాపేట, డిసెంబర్ 10 : ఆలేరు నియోజకవర్గానికి సాగు నీళ్లు అందించేందుకు ఏడాది పాలనలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడైనా తట్టెడు మట్టి తీశారా? అని తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్‌రెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజాపేట మండలానికి కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా సాగుజలాలు అందించేందుకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రూ.12 కోట్లు మంజూరు చేయించగా.. కొంతమేరకు పనులు చేపట్టారన్నారు. ఆ పనులను సొంత నిధులతో మూడు నెలల్లోనే పూర్తి చేసి రాజాపేట మండలానికి సాగు జలాలు అందిస్తామని ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పారని తెలిపారు. ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్నా పనుల పురోగతి లేదన్నారు. తపాస్‌పల్లి ప్రాజెక్టు ద్వారా బొందుగుల చెరువును నింపామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆ చెరువును గతంలోనే నా లుగు సార్లు నింపారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. సమావేశం లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు రెడ్డబోయిన రాజు, బోగ హరినాథ్, నాయకులు బిల్లకుదురు రాజు, బెడిద వీరేశం, మర్ల నాగరాజు, ఎర్రగోకుల జశ్వంత్, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, సురేశ్ పాల్గొన్నారు.

గురుకుల కళాశాలను సందర్శించిన డీఐఈఓ

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఐఈఓ రమణి

రాజాపేట, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి సి.రమణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి కళాశాల ప్రవేశాలు, విద్యార్థుల హాజరు నమోదు శాతం, మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, ప్రాక్టికల్స్ వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా సీఎం కప్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి : ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

రామన్నపేటలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

రామన్నపేట, డిసెంబర్ 10 : సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. సైబర్ మోసాలు, మత్తు పదార్థాలపై మండల కేంద్రంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైం టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సోషల్ మీడియాలో ఏపీకే పేరుతో వచ్చే యాప్‌లను, లింక్‌లను ఓపెన్ చేయకూడదని సూచించారు. ఫోన్ హ్యాక్ అయితే వెంటనే తమ బ్యాంక్ అకౌంట్‌లను లాక్ చేయించుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, గంజాయి వ్యసనాలకు దూరంగా ఉండాలన్న